మీనా—యిప్పుడే మీతావునకు చేరెను

మీనాక్షి=వారిజాక్షి=దరువు=ఆనందభైరవిరాగం=ఆదితాళం

పడతీనీబిడ్డను మాపడను లోపలకాగిన పాలా పడతులకుబోసి యును కడువడికడవలనపడచెనుగదనో ॥పడ॥

వ. నీపట్టి యెకపుట్టుపుట్టినాడు గదమ్మా నీవెట్లుగంటివో కాని మాయిలుపగలే దొంగవలె జొచ్చి వుట్టిక్రింద నొకరోలుబెట్టి దానిపై నొకపీటనిడి యెక్కి చేతికందకున్న నొకకోలచే దధిభాండము కొట్టుతూ టొనరించి మీగడ పెరుగు చేరంబట్టి జుర్రి కుర్రలకుం బోసి నీవనితగు నామగువా

యశో—తగదనుటకు మీకుర్రలవలె నెగదా మావాడు పోకిరితనంబు
నేర్చినయది లేకున్న దుండివాడే

వారిజాక్షి ఉత్పలమాల

పొంగుచువచ్చినీసుతుడు పోకిరిచేతలిట్లు చేసినన్
నంగతనంబుజూడదవు నాయమె కింతదలంపవైతి శ్రీ
రంగము వెళ్లి సీతకధలన్ వచియింతు రెకాని దారిలో
దొంగతనంబు జేసినను దోషమదేమియు జెప్పరేగదా.

తే॥ గీ॥ పాలతిసీకొమమునందుమా పెరుగుయింట
జొచ్చిమీగడదినుచుండ జూచిపిన్న
దడుగ మూతినబూసియుసరుగవచ్చి
యత్తకోడలుదిననని యొత్తెనమ్మ॥

దరువు=మోహనరాగం=ఆది

మారియాదెనా నీకు మాగరాసికేదియశోకమంచి ॥మరి॥ వారింట్లా పరినెయ్యదినీ పిరింట్లా కడవనిడిన వారికిని పిరికి పెద్దావాదలో

లుపనితామణియీయూపని ॥మూరి॥ వెన్నదినిజనగనిమా పిన్నదియుద్దముజని నర బన్నొడసిపట్టుచునీ గన్నసుపుత్రుమచిన్న నాడజూపు ॥మరి॥

యశో—మర్యాదగాక యేమి యీమర్యాద జేసెను

మోనా— (అలాగా వినుము)

కం॥ తనయులు లేరనిమా చాలి
దనమనమున దలచుచుండ తను మొక్కైనన్
తనయులుగలుగుదురనిమా
తనయుడు పైబడి యెతన్న తగునే గోమ్మా॥

యశో—పసిబిడ్డ వయిబడిననేమి యదియొక గొప్పతప్పా యిన్నేమి జేసెను కమలా॥

కమ—మీపిల్లవాడు మెల్లగవచ్చి నా పట్టుచీరవిడి కుట్టుటూడకున్న బెట్టిదంబుగ జించి తనకన్న దయినంబు లేకని మా వేల్పులగోడమీద నుస్సుమ్మవేసి తనకేమరైన చక్కగ బొమ్మల యద్దపుచెక్కులనరి చెక్కిళ్ళనొక్కులుబడ గరచి బరచెనమ్మ

యశో—పసిబాలుండు గరచిన నంతనొప్పిబట్టును మరినేమి జేసెను కోమలాంగి

కోమలాంగి=దర్వు=చిత్రగంజని=ఆది.

పంకజనయన నీసుతుడు బాలుండుగాడు మహాపల్లాకి ॥పం॥ తావచ్చి బిరాననను గని నా మోవిచురుక్కుమన నొక్కి మావారుగ వంగా జేసెనిటు ॥బాలుం॥

యశో—యింతియేగద యింక మరేమి సేయలేదుగద

కోమ—యీపనిమాత్రము సేయుదగినదా యేమి

యశో — మరినిన్నేమి జేసెను మదవతి

మదవ — తే. గీ॥ నీరజానననాపట్టి నిదురబోవ
వచ్చినీసుతుఁడదిగని వానిబొట్టు
ఘట్టిగను లేగతోకకు గట్టివేగ
పీథిలందునుదోలెను విదితముగ ని

వ. యిదిమంచిదియా నీసుతుఁ డెంత రాసుతుఁడయినను యీపను
లుతగునా యింతపచ్చిపోకిరి యెచ్చటనయినఁగలఁడా

యశో — యిప్పుడు పోకిరిగానినా రెవరు చూచిరమ్మ యిత గాల్చివచ్చువా
రందరందరే మరినిన్నేమి జేసెను మదిరాక్షి

మది — కం॥ నాకూతురునిదురింపగ
కోకటునెగదీసి తేలు కుట్టించఁగా
కేకలు వేశినసవ్వెను
యీకృష్ణుఁడుచిన్నవాడె యిందునఁ భావ్యా

యశో — యెప్పుడునా దావునేయుఁగుడు యీపనులెప్పుడు జేసెను నిన్నే
మి జేసెనుమధురవాణి

మధురవాణి — నాకొడుకు నాకోడలు యేకాంతసమయ మందున్న
నొక్కపామునుందెచ్చి వారిమధ్యనైచినఁబెదరి చీరలెనుఁగక కి
ధింబడిన ఏకొవకానవ్వుచు నీసుతుఁడు గోలజేసె నిదితగునా

యశో — యేమో పసివాడు తెలియకజేయును మరినిన్నేమి జేసెను మ
ధుకరవేణి

మధుకర — నీపట్టి నాపట్టిపొట్టసిం గ వెన్నమీఁగడ కూరికూరితినిపించె నీ
బాలుంజూడుము వూపిరాడుచున్న దేమో

(అనితన బిడ్డనుజూపుచున్నది.)

యశో—నీ జేతినున్నాడో మావాడు జెట్టినాడో వాడమ్మ వుప్పుగల్లునలచి పెట్టెము కొంచము నేసటికి సర్దుకుంటుంది మరినిన్నేమి జేసెను మందగమనా

మందగమన—నే చూలాలను తొలగుమన చూలాలగుటకు మూలంబె య్యాదియని మోడి సేసినయీతడోకడగాడు పసివాడా గనికించినమా పైకె విడచి తమాషచూచుచుంటి హామాచిన్నది వెన్న దీయుటకు నొంగిన దానివెనుకంగదిసి జేసినపనులు జూచిన చిన్నవాడనం దగునా యశోదాదేవిగారు.

యశో—యిందరినిన్ని పనులు జేయునపుడొకరైనను పట్టుకొనివచ్చినా కొప్పగించితిరా

మందగమన—అమ్మానే మొల్లపట్టుకొందుము మాయిండ్లకువేశిన తాళంబులు తాళంబులతీసి నేయుండునుయేలీలలో పలకొచ్చునోసిప ట్టియుకొయింటనాడు నొకయింటబాడు నిట్లన్ని మందిరంబుల న న్ని చిత్రములుసల్పుచుండు నంతలోనటుమాయంబవును మే మీబాలునింబట్టజాలము పాలుపెరుగుదక్కనియ్యడు మేమిచ్చ టికయినబోయెదము.

దరువు = హరికాంబోది = ఆది.

వోయమ్మానీకొమరుడుమాయిండ్లనుపాల్పెరుగెల్లను మాయము జేసునుగదనమ్మా పోయెదమేమెక్కడికయినను ॥వోయ॥ కలకంఠిమా వాడకామినులిండ్లలోపలగల పాలువెన్నవగలేదో మనుయుగుపడనిదొంగ ॥వోయ॥ అలుమగని సందంత చోటిడుమను బాలుడుగాడువీడు బలెప లుగాకి పరాభవమానిపినను ॥వోయం॥

వ. మీపట్టిపిదండంబెట్టి నదవా మమ్మె చోటికయినాబోమ్మా నదవా

యశో—(కృష్ణుంగని) నాయనా యిదేమిపని

కృష్ణ—అమ్మా నేనేమెరుగుదును యొత్తిమాటలే

(అనినపని గోపికలంగని)

యశో— కం॥ మెన్నడునను బాసిలునటు
జన్నదినే నెరుగనమ్మ సరిపడకనునా
చిన్నికొమారునిపై మీ
రిన్నివిధంబులనుతెప్పు లేర్పడదెల్పక

దరువు = జంఝూటి = రూపక

చిన్నికుమారునిరవ్వ సేయదగునా నన్నుకొంగులార నాజన్ను విడిచిపోనినా ॥చిన్ని॥ యెన్నడుపొరుగింటి త్రోవనెరుగ నామరి వున్నవి కొన్నిలేనివికొన్ని వ్రాహా జేసినా ॥చిన్ని॥ కన్నులుదెరువాపబాల వెన్న దినెనసిపన్నిదముస మీరుమొగ్గలుబల్కకుండుడీ ॥చిన్ని॥

వారిజాక్షి ఉత్పలమాల

గన్నకుమారుడేమియును గానక టించునయిచ్చకంబుగా
పన్నదమాడినామనసు బల్కకనుండుడటన్న నెంచగా
వెన్నదినంగనేరమను ప్రేరిపించినగా గొల్లకంగసేరజీ
వన్నెలమారిసినుతుసు వాక్యములు సేరనిచిన్ని పాపడే

కం॥ పల్లవపాణీమూతేము
చెల్లనివెన్నియును జేసి జెల్లించుకొనుక
పిల్లలు జేసినతప్పులు
తల్లులకగ్గాటగలదె ధారుణిలోనక

యశో— తే॥గీ॥ తనురునామాటవినరమ్మ తరుణులార
చిన్నబిడ్డలతప్పులు చెడ్డలాని

బొండిమామీదదయగని బోటులార
చిన్నవానికిబుద్ధులు చెప్పకొందు.

గోపి—మామీదరాకుండా బాగాభద్రపరుచుము యశోదమ్మా

కృష్ణ—ఆలాగేపోండు

గోపి—చూచితివాయశోదమ్మా

యశో—వాడితోమీకేమిపోండు

(అనినవినిగోపికలు వెళ్ళుచున్నారు.

(యశోదకృష్ణుంగని)

యశో—నాయనా కృష్ణా నేటికియింటిపై జగడంబులు దెచ్చెదవు
(కృష్ణుడుభయపడినట్లు చేతులునలుచుకొనుచు)

కృష్ణ—కం. తల్లీననుగొట్టించను
యల్లరికై వచ్చికాంత లాడినమాటల్
కల్లలుయుల్లిక జగిబిగి
తల్లీనిజమైననన్ను దండింపదగున్

యశో—కం. పొరుగిండ్లకుబోయితివని
పెరుగెల్లనుదింటివనిన భీతిగచెలుల్
జెరచితివనివలువలుగొని
బరచితివనివింటినీకు బాడియెక్కరా.

కృష్ణ=దర్వు=దేవగాంధారి=ఆటతాళం.

అమ్మానేనా యేపనిజేతునా కొమ్మలిటునీవున్ గొట్టుచు కొండెములుదెల్పిరి యశోదమ్మా॥అత్తలోదరులమాటలువిన నుత్తకల్పం-
ఉను నమ్మకు ॥మమ్మా॥

(ఒకగోపాలుడు ప్రవేశించి)

గోపా — అమ్మాయబ్బాయిమన్ను దినివచ్చినాడు

యశో — హే కృష్ణా   ఉత్పలమాల

మన్ను దినంగ నేలమఱి మంచిపదార్థము లేదె కొమరయా
వెన్న దినంగ నేరపిటు పేరడికార్యము లేల జేసితో
యన్నపరాయి బాలురతో నాటల కేగకుమిన్న పోకిరుల్
చిన్నికుమారయీపనులు సేయగ నివ్వరు నేర్పిరోగదా

కృష్ణ = దర్వు = యెదుకులకాంభోదిరాగం - రూపకం

అమ్మామన్నేలదిందు నాహానాదునోరుజూడుము కమ్మనితాయమ్మ లేదే కానిమాటలేకాని నే॥నమ్మా॥ తెలివిలేనివాడనోయా కలిడస్నివాడనో పలువలునను గొట్టసీతోబల్కి-రింతేకాని నే॥నమ్మా॥

(అనిదెరచినకృష్ణునినోటిలో సకలచిత్రమగుపడినంగని)

యశో (తనలో) కందము.

ఆహా బాలునిముఖమున
నాహా యెంతటివిచిత్రమగుపడెజూడన్
యాహా యశోదనో కానో
యాహా కలయోయిది యేమియాశ్చర్యంబో

వ. సమస్తప్రపంచంబీబాలుని ముఖంబున గన్పడుచున్న యది యీతండావిష్ణుండుగాని బాలుండుగాడు లేకున్న నేనును నామనోహరుండును గోపగోపీజనంబులుమున్నగువారు యీ కృష్ణునియందు గన్పడునా యీసర్వాంతర్యామియందు నెంత విచిత్రమగుబడుచున్నయది.

(అనిన కృష్ణుండునోరుమూసి యశోదనుమాయచే
నడిపుచు జేయుచున్నాడు.)

యశో—కృష్ణా యీ దధికుంభము కడగార్చుచుంటిమి కవ్వముదెచ్చెదను.

[అనిలోపలికి వెళ్లుచున్నది)

[దధికుంభము భిన్నము జేసికృష్ణుడు వెళ్ళుచున్నాడు]

(యశోద గాంచి సెలగోల చేబూని పరుగెత్తి పట్టుకొనుచున్నది)

(కొట్టవద్దని కృష్ణుడు చేతులడ్డము బెట్టుచున్నాడు)

కృష్ణు=దర్వా=నవరోజు=ఆది.

యీతప్పుగాచుమమ్మ నేనింక దొంగతనంబోవనమ్మమ్మ నన్నేలవే
నీతివిడచి నే నెచ్చోటకేగను నాతిరో నే నేతాతరసేయున నన్నేలవే

యశో—తే. గీ. యిన్ని దినములనుండియు నెవ్వరికిని
జిక్కకను వెన్న మీగడ మెక్కియాక
తాయిపనులను జేసెడు మాయకాడు
చిన్నిదొంగ శుభాంగుండు చిక్కెనేడు

వోహోచెప్పరెవ్వరు శ్రీకృష్ణులా వెన్న మీగడ లెరుంగని వారు
గాబోలు దొంగతనంబన లేగు రెరుంగరు పొరుగిండ్లకు పోనేపోరు.

(అనికొట్టచేతులాడక తనలో)

యశో. సీ. యేమినేరనిబాలు డతడనిజూతునా
యేపండితుల్ నేర రీవిధంబు
తప్పుజేసినవాని దండింతునంటినా
లేకనొక్కడుగల్గె నాకితండు.
నేరంబునెల్లప్పుడు నీతిగాదందునా
నేరనిక్రమమున నిలచియుండు.

నెచ్చోట కేగక నింటనుండెడు వాని
దాదూరి గాంచని దావు లేదు

తే. గీ। యన్యులెడ భయమును వినయములు లేవు
చాలు నగతాళులను సల్పు సిగ్గు లేదు
చిన్న వాడని జూడ బల్వెన్నదొంగ
యుతని నిగడలోఁ బట్టుట యెట్టులొక్కొ

వ. పట్టిని న్నెన్ని కొట్టినను ప్రయోజనంబు లేదు నియారోలునకు గట్టెద గదలక నుండును.

(అని కృష్ణుని రోలునకు గట్టి వెళ్ళుచున్నది)

(ఆరోలు యీడ్చుకొని పోవ మద్ది చెట్లసందున బడిన
నవి నేలంబడి యుండ నలకూబర మణిగ్రీవులు వెడలి కరములు ముకుళించి
కృష్ణుం గాంచి;

నలమణి దరువు కాంబోజ్ స్వరం ఆది

నీ పదప ద్మములపై నిలుపగభ క్తినిమాకొసగుము ।నీ। పాపహా రా పరాత్పరా శాప మునా సితివిరా ।నీ। సకలమునీ మయమనువా స వాదులా సదా కృపాకరనిధి ।నీ।

వ. మహాత్మా సకలభూతంబుల క్రిందియాహంకృతి ప్రాణంబులకు నధినాథుండవు ప్రకృతిగుణాతీతుండవయ్యు నీమాయాగుణముచే గప్పంబడి యుండెదవు సర్వసముండవు సర్వాంతర్యామివి నారదశాపసంతప్తులమైన మమ్ము కడతేర్చిన మహానుభావుండవగు నీకు నమస్కరించెదము

[అని మ్రొక్కి లేచి]

శా॥ నీమాధుర్యకృపన్ దలంచు సఖులన్ నీపాదసద్భక్తియున్
నీమాటల్ ప్రియమాలకింపు శ్రవముల్ నీసేవకా చేతులున్

నీమీదర్ కృతినిచ్చుధీరమనమున్ నీకె బాడుసంగీతమున్
సామీమాకునొసంగిబ్రోవుమిఁకదె మాసంపూర్ణ మాకోరికల్

కృష్ణ—ఓ నలకూబరమణిగ్రీవులారా మీరుకుబేరుని కొమరులై శంకరకింకరత్వంబున నహంకరించి మధ్యపానోన్మత్తంబున క్రీడించుతరి నారదశాపంబున నర్జునాతరులైమదీయస్పర్శచే శాపవిముక్తులయితిరి

నల—చిత్తము

కృష్ణ—వ. మత్సంభాషణంబునం జేసి మహాభక్తి నాయందుమీకుమరలకుండుగాత సద్వర్తనంబున ప్రవర్తించుడు పొండు

నల—చిత్తము

(అనివెళ్ళుచున్నారు) (నందుడు ప్రవేశించ
నంతనొక గోపాలకి బాలుడుపరుగెత్తుచు ప్రవేశించుచున్నాడు)

గోపా—(నందునింగని) వోనందబాబో

నందు—యేమిరాపరుగెత్తివచ్చినావు

గోపా—మరేమంటె మరేమంటె

నందు—యేమిటిరా

గోపా—మరేమంటె మనఅబ్బాయిమన అబ్బాయి

నందు—యేమిటిరాపిల్లవెధవ నోట్లోమాట వెళ్ళిరాదు

(అనికొట్టబోవుచున్నాడు)

గోపా—చెపుతాను చెపుతాను మనకృష్ణమూర్తి రోలీడ్చుకొని యామద్దిచెట్లసందునబడి లాగేటప్పటికి చెట్లుపెటపెటమని తళతళ యిద్దరుమానులొచ్చి యబ్బాయితో మాట్లాడిపోయినారే

నందు—ఛీ వెధవ యెక్కడిమాట

గోపా—లేదే నీతోడు చెప్డినట్లు

(అనినవిని పడినవుద్దులంజూచి)

నందు—అహా యేమియీయాచ్చిత్రము మిక్కిలిగాలియు లేదు నిర్నిమిత్తంబు నవృక్షంబులుబడినయవి బాలుండేమి నెరుంగనివానివలెనున్నా డుమహాశ్చర్యంబుగనున్నయది.

[వృద్ధనందుడు ప్రవేశించుచున్నాడు వానింగని]

నందుడు = దరువు = సురట = ఆది

యిందుండగతగదు మనమా బృందావనమునకేగుదముందర॥మిందు పాలాసంగారక్కసి యొక్కతిను డిగాలిపిచెసాలంబులబడియెనుబాలకృష్ణునకు దప్పెగండములు పైసేమగునో యంతమాత్రమును ॥యిందు॥

వ. పశువులకు మంచికసవున గలదట యచ్చోటికి యావన్మంది మిబోయి సుఖించెదమురాండి

(అనిబలరామ కృష్ణులతోసహా అందరు వెళ్ళుచున్నారు)

గద్య.

ఇది శ్రీ హరి చరణారవింద మకరంద బిందాస్వాద
నందిందిరాయమాన మానసుండును కమ్మవంశ
పయః పారావార రాకా సుధాకర నాగినేని
క్రిష్ణమచౌదరి తనూభవుండునగు వెంకట
కవీంద్ర పరిణీతంబయిన శ్రీకృష్ణ
లీలా నాటకము నందలి
ద్వితీయాంకము
సంపూర్ణము.

శ్రీకృష్ణలీలానాటకము.

తృతీయాంకము.

రంగము - బృందావనము.

(గంగులు సోమన్న ప్రవేశించుచున్నారు.)

సోమ:—ఓయి ఓరయి గంగులు మనయశోదమ్మ కొడుకంట కిట్టమూర్తికి పొట్టనిండా మాటలేమోయి

గంగు:—సోమన్నా! ఆదేవిసూ కొంప మాపోలురాజు కొడుకు జుట్టుకు మాయెల్లాప్ర పుల్లపెయ్యలోకట ముడిపెట్టి నాకేలప్పటికిపిల్లోడు ఉయ్యాలకు యెయ్యాయని కుక్కపిల్లరసినట్టు కొట్టుకున్నాడే యియ్యేనా మంచిపనులు.

సోమ:—చిత్రగాన్లేవోయి ఆదేరకు కట్టని గోవులుకిట్టమ్మాతిని మందలోకినచ్చినాం కె యెద్దు ముద్దీ మూచ్చా సెలిల్కి మూన్నెల్లనూ ఏపెయ్యలగులుండయ్యొ నీయొ్రిగాల యొంతిపోద్దిగాడు

సోమ = దన్వ = నరరోజు = అవి.

మెతసాద్దిగాడుగంగులు యశోదకొడుకుయెంతచిత్రగాడుదొంగోడు మూలిలోని పెరుగువెన్న మూమ్మాసివేసెలెల్కి యింటిలో నమా యవగన యిలెవెడ ఆరేమాసి యిరెత॥ గొంగడి తీసూపగాని

తుంగసేలో మేనేపర్రి — గంగిమావుల్ మోరలెత్తి సింగనాలుతీసకో
యి॥ యెంతి॥

వ. వాయసానేసేళాసంబె

కథ.

యీతడాడేసుకా యిట్టట్టుమొగిరి డొడ్డిలాగ గ్రస్సితో డెళ్ళకిచ్చి
నుచ్చుపాతలసంచిమచ్చుపవేశి నల్లకంబడినట్టింటుపరశి

వ. కూకుండెతల్కి యింతెరో రాము సోమోకి మేడవగ్గిర రామాండంపురాండంసెవుతుండారంటొకాటంకాజాకతిగండా కాసేవు యని వత్తావుసి మాయాడదానిచేతకుగ్గిచ్చి కాసిన్ని బెట్టించుకొని నవులు తూపోయి గొంగడేసుకొనిపంకుకొంసతల్కి కదలకుండామీందఎడ్డది పనేగండా నీకావాండంగయేడేలుపావ పదిమందిమాసులు మోతుండ ఓ మాయ నంగులు! రావాండానికి పిర్రలుకాల్లుండై యేమాయి

(అనవినిగంగ లునవ్వుచున్నాడు చెవ్వట్లుకొంటుతున్నాడు.)

సోము — యేందో శా

గంగు — ఓయిసీయేడేలుపావ రావాండుగామరో నాదుకో

సోము — వోసి యేంది సెప్పి నవ్వు

గంగు — మాసులునీమీద కూకుండాదుమాసులు

సోము — అబ్బాయినత్తుండాను అరబాకు

(బలరామకృష్ణులు పశువులు గోపాలకులు ప్రవేశించుచున్నారు)

(కృష్ణుంగని)

సోము — రాతిరికథ యినబోతే

కృష్ణ — జయితే యేమి

పాట—దర్బా—శంకరాభరణం = ఆది.

గొంగడంటూ గొంగడిగాదోయి కిట్టమ్మ యెవరో దొంగలెత్తుక పోయినారోయి కిట్టమ్మ దొంగకోల నెత్తుకపోయినారోయి కిట్టమ్మ గొంగ॥ బిరుసు బిరుసు గొర్రెపీసు పీకిపీకి పింజజేసి కురచ యీరప్ప సేత కూర్చుండి నేయించితిగంద॥గొంగ॥ కదురుకోల నొడికించి ఘట్టిగపల కదట్టించి ముదురుగొర్రె కొదమనిచ్చి మోజుగ నేయించితిగంద ।గొంగ॥

కృష్ణ—మీ గొంగడి మీకు రేపు లభించును పొండు

(అనిన విని గంగులు పోమన్నా వెళ్లుచున్నారు)

(కృష్ణుడు వేణువూదుచు నిలచి)

కృష్ణ—హే గోపాలకులారా! మీలో నెవరైనా పరే ముందు ననుదాకినవారు ముత్యాలకొండలు. వెనుక దాకినవారు వెండికొండలు.

(అనిన విని గోపాలకులు లగుదోలి తాకుచున్నారు)

తమలో నే ముందుముట్టినాను నే ముందుదాకినాను అనుచున్నారు.

కృష్ణ—కం. రాండీ మీరందరు నిలు
వండీ మొక్కటుగ మీద వరుసగ యటులన్
పొండీ యచటికి తిరుగా
రాండీ నే జెప్పినటుల రాజసమొప్పన్

(అట్లు పిల్లలనుయూరడించుచు బలరామునిగని)

కృష్ణ—హే బలరామన్నా! కంసునిపంపున వత్స బక సర్పరూపంబులు దాల్చి రక్కసులు వచ్చుచున్నవారు వారినివధించెదజూడుము.

[అని ప్రవేశించిన రాక్షసులను వధించినవాడు]

గోపాల—వ. హే కృష్ణా! యీ యజగరచర్మంబు మెండిన మనకు కే

శీఘ్రహంబుగా నుపయోగించును. మిమ్ములనుండి మాకన్ని
యు సుఖంబులే గల్గుచున్నయవి

(నాగులు నారాయుడు చల్దితీసుకవచ్చి పిలుస్తూ ప్రవేశించుచున్నారు)

కృష్ణ—గోపాలకులారా! యావులను దిక్కువేసి నుచ్చరకొట్టి యీల
వేసి మట్టున కుర్చుండి మనము చల్దిదిని వస్తాము.

గోపా—అలాగే సేయుదాము కృష్ణన్న.

కృష్ణ—శొప్పెలమాల.

గోపకుమారులార మన గోగణమిప్పట మేయుచుండు నా
దావునరండి మొదలకు దాహముగొంటిరి డస్సిపోతి రీ
యాపద బాయ చల్దిదిని దాకలిదీరును యామసాలముల్
దావున కొంతసేపు తను తాపముదీరగ విశ్రమించుడీ.

(అనిఅందరు బంతిగా గూర్చొని తమలోదాము యొకరికొకరుచూచి)

నాగులు—నారాయుడా! పూరగాయ బెడతావు వున్నఖానానికంతా
నేనే మొనగాణ్ణి

నారా—నాగులు నాకు వూరగాయవద్దు గీరగాయ వద్దు పంచెపా
య్యండి పదిమంది త్రాగే కావడికి నేనొక్కణ్ణే మొనగాడను

[అని అందరిచేతులలో ముద్దలు బెట్టుకొని]

కృష్ణ—నారాయుడు యామీగడ యా వెన్నముద్దలు యిటు దెండి
అన్ని వకసారే మాయం జేస్తును

(బ్రహ్మ గోవులను కొంతరిగోపాలకులను గాని వెళ్లుచున్నాడు)

నాగు—నా చేతులజూడు కిట్టన్న మొంతెంత ముద్దలు మెక్కుచున్నావో!

[అని అందరు చల్దిభుజించుచు లేచి గోపాలకులు
తమలో పలుదిక్కులు జూచి]

౧ గోపా—అయ్యో! నా లేగ లేదే.

౨ గోపా—అయ్యో నాపుల్లావెయ్య కనుపడ లేదే!

3 గోపా—అయ్యో నాపూదోక దూడ కనుపడ లేదే

౪ గోపా—అయ్యో నాబోడిగిత్త గానా లేదే!

౧ అయ్యో కాపుకూలికి మేపదోలిన కురికోడె కనుపడ లేదే!

౨ అయ్యో మాయమ్మ గొట్టును

3 గోపా—అయ్యో మాయయ్య గొట్టును దేవుడో దేవుడో!

(అని యేడ్చుచున్న గోపాలకులంగని)

కృష్ణు—కం. వచ్చిక మేయుచు లేగలు
యెచ్చోటికి బోయెనోకొ యేమయ్యెనో నే
నచ్చోటికేగి వెతకెదు
దెచ్చెద మీరేల వగవ దినుడా చల్దుల్

గోపా—ఆగాగే మేము కొదువలేక చల్దిదిని వచ్చెదముగాని నీవుజని గోవులను తోలుకొని రమ్మా.

(అని వెళ్ళుచున్నారు) (బ్రహ్మ దాచుచున్నాడు)

(కృష్ణుడు పశువులను వెతకుచు తనలో) (వెనుక దిరిగిజూచి)

కృష్ణుని=దరువు.

బాలురులేరే పశువులు లేవే కానిమహిమయేమో గాన్పించ దుగోప ॥బాలు॥ వచ్చి మేసిన యిచ్చోటు గేవులు యెచ్చోటికేగెనో యిచ్చోటనుండిన ॥బాలు॥ తిరుగాడుచు నిలు గనుపడలేదని జననులకేమని పల్కెద గోప ॥బాలు॥

వ. నే నింతసేపు దిరుగనేల నక్క కొమురని ,బి విరించి జేసిన మాచె

న తానేవచ్చి నాచేవంచితుబడవలెను. నే గోపాలసుతులు గోవులు లేవని జెప్పనేల గోపికలు వాపోవనేల నేనే గోపాలకులును గోవులు గోరూపంబులుదాల్చి చరించెదను.

(అనియెప్పటివలెనే గోపాలకులను
గోవులను సృజించి సంచరింపుచున్నాడు.

(బ్రహ్మప్రవేశించి కృష్ణుంగాంచి)

బ్రహ్మ=కేదారగౌళ=రూపక

యెంతనినీమహిమనువర్ణింతునాదుమంతనమున కంతము లేనిది గణింప యింతనితెలియగరానిదది ॥యెం॥ స్వాంతవచితమాస్త్రములకు స్వాధీనముగానిదినున్నంతలోనే కాంతవై త్రిపురాంతకునిమాయజేసి నదది ॥యెంత॥

తే గీ॥ నిఖిల జగములునీయందు నిండియుండు
సర్వశక్తిశ్వరా నిను సన్నుతింతు
నాదు నేరముక్షమియించి నన్ను బ్రోవ
యోగిరాజహృదాబ్జసంభోగకృష్ణ-

వ. దేవాధీనుమాధవుండ నీరజోజనితుండనై సృష్టికి ప్రభుండనని గర్వించితి నీగర్వాంధునికృప జూడుము మాయోపాయజనంబుల మాయంజేయు భవన్మాయాజయింప నెవ్వడోపు గోపాలకులను గోవులను సంవత్సరంబుదాచితి నింతకాలంబు తద్రూపంబులు దాల్చిచరించితివి నీ మహాత్యంబు వర్ణింపనేనెంతవాడ నివిగో గోపాలకులు గోవత్సములు కృష్ణా

(అనివెళ్లుచున్నాడు కృష్ణుండుతానుసృజించినవి మాయముజేసి యెప్పటి గోపాలక. గోవత్సములతో సంచరింపుచుగోపాలకులం గాంచి)

కృష్ణ:— గోపాలకులారా యిదియే కాళియ నిమడుగు యిందు విషజ్వాలచే నీరంబు గాగుచుండును గగనంబునంబోవు పక్షులు యిదనుక్రిందబోవుమానవు యినను దీనినీరాదనుండి వచ్చు దుర్వాయువు నను ముడియుచుందురు గాననికట్లు గాకుండునటుల నిమ్మడుగు జొచ్చి యహింబట్టి దెచ్చి మర్దించెదను జూడుడు.

[అనిచెట్టెక్కి మడుగునకుఱికి యదృశ్యమయినాడు]

(యశోద ప్రవేశించినంగని గోపాలకులు రొమ్ముకొట్టుకొనుచుండగని)

గోపా— అమ్మా యశోదా యింకేమున్నదమ్మ

యశో— యేమిరా గోపాలకా

గోపా— మన అబ్బాయి కృష్ణమూర్తి యల్లదే లోతుగల మడుగునందు సర్పంబు దర్పమణంచెదనని దుముకినాడు కనుపడలేదు

[అనినవిని క్రిందపడి]

యశో— హా దైవమా హా కృష్ణా అయ్యో కృష్ణా అయ్యో కృష్ణా నిన్ను బాసి మేమెట్లోర్తుము పుత్రా

(అనినడచుచు మడుగుదాపున కేగి]

దర్వు = జంఝూటి = అట.

పుత్రా సుందరగాత్రా నేత్రావిశాలమా క్షేత్రోపజూపుమో॥
పుత్రా॥ అయ్యో యీపున్న మన్నాదరిసి రక్షింతు నయ్యా మేముండి నిన్నిటు త్రోవజాలమో ।పుత్రా। విషకుచదానవి విష దుగ్ధమును గ్రోలి విషవిజయుడవై నా విషమెక్కె-నటరా॥పుత్రా॥

సీ॥ యిన్నాళ్ళునను జూచి యెదురుగా జను దెంతు
వేలనేడిటు రావు బాలకృష్ణ

యమ్మనామాట జూడందువు నేడేల
మురిపెంబుజూపవు ముద్దుకృష్ణ
వెన్న బెట్టుమటంచు వేడుకొందువు నేడు
వెన్న నడుగవదేల చిన్నిబిడ్డ
రాముతితో గూడిలగు దోలుదువు నేడు
లగుదోలవేల గారాబుపట్టి

యింపుగా మాటలాడువా రెవ్వరింక
నవ్వుజూపుచువచ్చువా రెవ్వరింక
వింటపాటలు బాడువా రెవ్వరింక
నిర్మలాకారనాయన్న నీవుదక్క!

నిన్ను బాసి మే ముండగలమా! నీతోటి మడువు జొచ్చెదము.
పుత్రా.

(అని ధుముకబోవ బలరాముండడ్డమై నిలచి)

బల.—ఆగు మాగుము అమ్మా యశోదా యిదే నిముషంబులో నాది
న్ని తమ్ముడు సర్పంబుపై తాండవమాడుచు వచ్చును మీరు
త్వరపడక జూడుడు.

(అంతట కృష్ణుండు కాళింగుని తోక బట్టుకొని పైకివచ్చి ఫణం
బులపై నృత్యము సేయుచు)

దర్వు = హరికాంబోది = ఆది.

మదకాళి యహితవ ఫణములు నా పదములచే చిదియగ నది
మి యాటలాడెద ॥మద॥ గుణము గలుగ దుర్గుణ తతి మద మర్ధన
మునకై జనన మొందినాడనిదె ॥మద॥

(అని త్రొక్కుచున్న కాళియుడు రక్తము గ్రక్కుచున్నాడు

నాగాంగనలు ప్రవేశించుచున్నారు కృష్ణుంగని నమస్కరించి

నాగాంగ = దరువు = తోడిరాగం = ఆది.

గోపాలదేవా గాపాడనీవా శ్రీపతి నీపాదపద్మము సేవజేయుచు నుండుమో గోపురారి ప్రియతయా కాళియునీ రూపుమాపకు తేపతేప కు నృత్యమాడకు ॥గోపా॥ పాపజాతి పన్నగులకీ పాద తాడనచాలును వోపరాత్పరామాపతి నొసగుము గోపబాలక కోపముంచక కుటిలమెంచక ॥గోపా

వ. దేవా విశ్వంబు నీవయై విశ్వంబుగనుంగొనుచు విశ్వంబుస్రజించుచు విశ్వమునకు కారణంబయిన పంచభూత మాత్రేంద్రియముల కు మనప్రాణ బుద్ధి చిత్తములకు నాత్మవయిన సర్వేశ్వరుండవగునీవు

కం॥ పాపాత్ములశిక్షింపను
యీపుడమి జనించి ప్రజలనేలెదునీకీ
పాపాత్మునిశిక్షించుట
పాపము లేదయ్యాలోకపావనకృష్ణా.

కృష్ణా! అదియునుంగాక

కం॥ యీఫణితోళిజన్మంబున
నేపుణ్యముజేసెనొక్కొ యీశిరములపై
మీపాదసేవదొరికెను
యేపుణ్యులకిదిలభించు నిమ్మహిలోనన్

వ. అయిననుయీకాళియుడు మంచివాడనియు నేరనివాడనియు జెప్పరాముగాని.

తే గీ॥ తలలువ్రస్సెనుతివపాద తాడనమున
కడకుప్రాణంబురాక పోకలనుగల్గె

గానశ్రీబాసి వైధవ్య కలుషదళను
బొందజాలముపతినిచ్చి బ్రోవుమయ్య:

దరువు = అహిరిరాగం = ఆది

పతిభిక్షనొసంగుము గోపాలహరీ దనుజారీ ॥పతి॥ పతిజనపాప నందకుమార యతులగుణా న్వితమాగతి ॥పతి॥ క్రూరులమువిషధారులము శౌరీమాస్వాభావికమిది ॥పతి॥

వ. మహాత్మా మానాథునకు మాకుమరల వివాహంబుసేయము చిన్న నాటి పెండ్లి పెండ్లికానేరదు నివుగావించినకల్యాణంబు చిరకాలమైదువ తనంబు గలుగుగాన మాపతినొసంగి మమ్మురక్షింపుము భక్తపరాధీనా

(అనిన విని కృష్ణుండు తాడనంబుజాలించి తొలగినంత కాళియుడు లేచి కృష్ణునకుమ్రొక్కి.)

కాళియుడు—మహానుభావా ! స్వాభావికముగ విషజ్వాల భీకరముఖులమైనను మా స్వాభావంబెరింగి రోషజాతులని తలంపక రక్షించితిరి మీరెట్లు జెప్పినట్లు నడచుకొనువాడను దేవరవారి పదతాడనంబున కృతార్థుండనయితి నికసెలవొసంగుము.

కృష్ణు—హే కాళీయుడా గోపాలకులు గోగణంబుతో మనుజాలీ నీరంబు త్రావుచుందురుగాన మీరిందుండ జవదు నీపుత్రమిత్రకళత్రాదులతో సాగరంబునకుంబొమ్ము.

కాళియు—చిత్తముస్వామి

(అని కాళీయుడు నాగాంగనలు వెళ్లుచున్నారు).

యశో—(కృష్ణుని గౌగలించిపడచి)

నాయనా కృష్ణా యెంత గండము తప్పెను ముద్దుకృష్ణా ఇ

రాముని జూసి యశోదింటికి జనుము

కృష్ణు—అలాగేనమ్మ

(అనిన విని యశోద వెళ్లుచున్నది)

బల—తమ్ముడా! నేనా వేవు గేవుల దోలుకొని వచ్చెదను.

(అని బలరాముడు వెళుచున్నాడు)

(కృష్ణుడింటికి వెళ్లుచున్నాడు)

[గోపికలు ప్రవేశించుచున్నారు. వొకగోపికసఖులగోపికలజూచి]

గోపి— ఉత్పలమాల

మానినులారరండుమన మంగళకృష్ణుడు మోవినానగా
వేణువుబూనియందముగ వీనులకింపుగషడ్జమశ్రుతిన్
గానముసేయ నాగములు కంతలదూరెను రాల్గరంగెను
తూనలుపోరుమానిచను జోలికిరారిది యేమిచోద్యమే॥

దర్వు = హిందుస్తానికాఫి = ఆది,

మురళీగానామృతరసమునబడె తరులిగురించెను తరుణీకృష్ణుని ॥ముర॥ తల్లులచన్‌పాలు ద్రావుటమాని గేవు లెల్లను మోరలెత్తి చూచెనిదె ॥ముర॥

మ॥ సురరాజాంగనలాకసంబుననదే చోద్యంబుగారత్నస
త్కరగంధర్వములందునుండిసుజగ త్కారుణ్యుడౌ కృష్ణునన్
మురళీగానసుధారసంబునకు సమ్మోదాంబుధిం దేలిజో
క్కిరి వారందరినిన్ గనుంగొనుడదే కృష్ణార్థసంప్రీతులై.

వ. అవునుజూచితి (అని)

తామరసాక్షి—క౦॥ తరుణీనాపుణ్యంబున
మురళిగజన్మించితేని ముద్దులకృష్ణా
ధరపానముసేయుకుగద
మురళీపుణ్యమునశౌరి మోవిని గ్రోలెన్

క౦॥ మురళీగానవినోదము
తరుణీవర్ణింపదరమె దానవమదనం
హ్వారుడైన కృష్ణుడేమన
వరుజ్ఞానటుగౌరికాత్మ నందనమిడరే.

తరుణి—అవును యీహేమంత ఋతువునందున్నట్టి శ్రీకృష్ణగాఢాలింగ
నము లేనిది యీచలికోర్వగలమా

క౦॥ హేమంతఋతువునందున
భామినులకుగౌంగలింప పతిలేకున్నన్
హేమంతపుచలిగాలికి
సేమానినులోర్వగలరు యీనమయమునన్

వారిజాక్షి—అట్లయిన కాత్యాయని దేవిని పూజించుదామురండి

దర్వు=బాండ్ స్వరం=ఆది

ఓకాత్యాయనీ నీకుమ్రొక్కెదాయుమే ॥ మో॥ మాకందరికిన్
కృష్ణుడు మగడుగాగ సేయుము జననీ ॥ఓకా॥ భావజారి జాయాపార్వ
తి భక్తిగ నినుపూజింతుమమ్మానుది ॥ఓకా॥

వ. ఓకాత్యాయనీ! వాగీశ్వరీ! హైమవతీ! శ్రీకృష్ణుండు మాకు
నాథుండైన నాకు చాతుర్యముగా నేతి నసంతతములతో జాతర పేయు
దము. (అని సఖులుంగని)

చెలులారా! మనమీ యమునానదిలో స్నానమాడి యవల పా

వ్రతిని పూజించెదముగాన

దర్వు=బేహాగ్=త్రిశగతి

చేడేలారామీరురా రేరా రేజల క్రీడలాడగా యమునానది వేడు కలరగా కృష్ణునిమీద పాటపాడగా సత్వరముగ ॥చేడె॥

(అనిచీరెలు చెట్లదాపునబెట్టి నదిలో మునుగుచున్నంత కృష్ణుడు చెట్లమాటునపొంచిపొంచిచీరెలెత్తుకపోయిపొన్నచెట్టెక్కినాడు).

వారి—మీనాక్షి

మీనా—ఏమమ్మ వారిజాక్షి

వారి=దర్వు=ఆనంద భైరవి=ఆది.

చలినామీదనీరుజల్లకుమా చెల్లెలనను వదుసాడకుమా చలిక్రొ త్తనునే వణికెరిగదసిటు ॥చలి॥

మీనా=దర్వు.

వణికెరుగగనేలనుబాలా చలికొర్వగ లేదా యమ్మబలా లలనా తొలనా గలలో పలనిటు జలజనాభునిమీద జలిబిలిపాటపాడు॥చలి॥

తరుణి—వ. అందరికి చలిగానేయున్నది వెలికిగి వస్త్రములు ధరించు దమురండి.

(అని చూచిన వస్త్రములు కనుపడ లేదు.)

తరుణి—మీనాక్షి వస్త్రములుకనుపడ లేదే!

మీనా—యేమయ్యెను

వారి—యేమో

సీసపద్యము.

తరుణి—కొర్ణాటుపట్టుది కొన్నది నిన్ననే
జీర్ణమైనదిగాదు చీరెనాది
వారిజా—నాథుని వేధించి వాదంబుచేకొన్న
నలిపె బనారసు వలువనాది
మీనా—జరిబుటా వేయించి వరుడు మెచ్చియు నాకొ
సంగిన చాపవస్త్రంబునాది
మధుర—అంచుకమ్మలయందు యందంబుగాజంటి
రాజితంబగు యంబరంబునాది
తరుణి— గప్పడను యేమిసేతు నే కంజనయన
వారిజా— యింతలో మాయమాయె నిదేమివింత
మీనాక్షి— యెవ్వరెత్తుకపోయిరో యింటివదల
మధుర— కృష్ణుడెత్తుక జనిగదా కీరవాణి.
తరుణి—నిజమే యదో నృత్యమొక్కనాడు

హాస్యవృద్ధగోపిక—దరువు—శంకరాభరణం—ఆది.

కోకంటెకోకగాదే పల్లమ్మ నాది కొట్టుకెత్తుకపోయినాడే ॥ప ల్లెమ్మ॥ కోకంటెకోకగాదు కోరిక దీరగట్టలేదు చాకలోడికిచూపలేదు కొనాడినములనాటిదినా ॥కో॥ మాయవ్వనాటిదికోక మంచిది మైజారుకోక మోయజాలనట్టికోక మూడుతరములనాటిదినా ॥కో॥ మొద్దుపిగ్గె మీదబెట్టి మోటుదానవుచింతువని కద్దులేదనిమాయాయన గట్టనిచ్చె నిన్ననాకు ॥కో॥ అరుపదుల మూరచీరే యరచేతిమందవుచీర చీరంటె చీరగాదు చీరెపిల్లలుసంది లేవు ॥కో॥

వ. ఓశమ్మ

పంచపాదిగీతి.

గొల్లవారికి రవికెలుగూడదన్న
కోరి కుట్టించుకున్నట్టి గుండిరవికె
చెప్ప నలవియుగానిది చెట్లరవికె
సేబులుండెడి జేబుల నీలిరవికె
గాంచి కృష్ణుడు నవి దొంగలించినాడు.

(అని గోపికలందరు కృష్ణుదిక్కు-గాంచి)

గోపిక=ధన్యా=బేగడ=ఆది.

అయ్యోవయ్యారిసామినీ సయ్యాటలేల చలికినిల్వలే ॥మరియ్యో! తోయమున మేముండగ దొంగవలెశా వాయువేగమున వచ్చి వలువలను మాయముగా సేయనీ నాయనా ॥అయ్యో॥ మామావస్త్రములంట మరియాదౌనా మామానము బగొనమంచిదౌనా సామినీ నేమనగా లాలమో ॥అయ్యో॥

కం. మగువలు జలకములాడగ
మగవారలు వచ్చుటెట్టి మరియాదయయో
మగవాడ వచ్చినను యీ
నగుబాటులు సేయ నీకు నాయమెకృష్ణా.

కృష్ణు—న్యాయముగాక నేనన్యాయమొనరించినదేమి నన్ను మగనిసే యుమని పార్వతినిపూజించిన ఫలితంబు సఫలంబయ్యెననుకోరాదా! బయటవచ్చివలువలు బుచ్చుకొనరాదా! యీవాదమేల

గోపి—వచ్చెద మేబో నీకేమిలాభము నీవెఱుంగనిదేమున్నది.

సీ. చిన్ననాటనునుండి సిగ్గెల్లెదీసి మా
మానంబు లెఱుగవే జాణకాడ

ఇంటిపనులగూడి యేకాంతమున్న మా
మర్మంబు లెరుగవె మాయకాడ
ధవళాంబరంబులు ధరియించుతరి మార
హాస్యంబు లెరుగవె హాస్యకాడ
యల్లిబిల్లిగ నీవు చల్లాటమాడి మా
యుల్లంబు లెరుగవె హొయలుకాడ

యిపుడుకన్నను యిపుడేమి యతిశయంబు
గలదు మాయందు నీటిలో కంఠములకు
నుండి యీవలికొచ్చి మే ముండలేము
వలువలొసగుము మోసలవర్ణ కృష్ణా.

కృష్ణ—నేనెరుంగని యతిశయం బేమి లేదంటిరిగదే మీరిపుడు వెలుపలికి వచ్చి చీరెలు పుచ్చుకొనుటకు సందేహమేమి

మధుర—కృష్ణా! యేకాంతసమయమున లజ్జవోవదుగాని పదుగురిలో నొకరినొకరు చూచుకొనుచు నిన్నుంజూడ లజ్జవోవదా! నీకు దెలియదా!

దర్బా — మోహన — ఆది.

పతిత పావనతపో నిధికృపా మతిసురీ ప్రీతపదాసద ॥పతి॥
వలువలనుమా కొసగినను మా తలపునను మీ దయదలతుమో ॥పతి॥
వ. స్వామీ! మీ కెఱుగనిదేమున్నది చీరలొసంగుము.

కృష్ణ—శార్దూలము.

నీరేజాననలార నే నెఱుగనీ నేడేమి లేదంటిరో
చీరల్గావలెనేని మీమనములన్ సిగ్గేల నాముందటన్
మీరంతుండక బైటవచ్చి యెదుటన్ మేల్బంతిగా నిల్చి మీ
మీరమ్యాంబరముల్గొనుండు యిదినేమీకిచ్చెదన్ మెచ్చగన్.

(అనినవిని గోపికలొకరికొకగ పలుకరించుకొనిరి)

మందగమన—మధురవాణీ! మొదలకే తలపెట్టినావు నీకంటెను మనందరకుండె వెడలనిదేమో చీకటిలోసంగతు పోదండి

మధుర—మందగమనా మంచిది చాలు లేవమ్మ బాగా జెప్పినావు మువయపము లన్ని గన్పడుచుండ నేలాగాపెను

మీనాక్షి—మధురవాణి జెప్పినటుల నేలా వెలుపలకు రాను నాకుసిగ్గుగానున్నయది.

(అని నోరుమూసుకొనుచున్నది)

వృద్ధగోపి—వోయబ్బో! మీకన్ని విచిత్రాలె వెలుపలకుపోతే యేమౌతుంది మాయింటాయనచేత నేనురోజూ పీవుతో కొట్టించుకో నడంలేదా? యేమిసిగ్గు చిన్ననాడే పోయె. కోస్తెన్నంటు కరకరా కాలనాడు పోయె. నింకేమిసిగ్గు? యిటుకులాడి!

మధుర—యిదేమిటమ్మ వెలుపల వస్తేనేకాని వలువలొంగనసు మన్నాము.

కమల—అలాగే పోదండి యీయన యీపేక్ష యెందుకు కాదనవలె

మధుర—ఓకృష్ణా! నీ వేమివ్వమన్న నదియిచ్చెదము మాసిగ్గు వెలుచ్చక చీరలిచ్చి రక్షింపుము.

కృష్ణ—రాజీవాక్షులారా! మీరు వెలుపలవచ్చుటయె నేనివ్వమనునటయే వనరుహాక్షుని మనోహరునిగాగోరి గారవింపుచూర్పి ఈడంబా నర్చితిరి మీయూన సత్యంబు తెల్పుడు సుందరపురుషుని గోరుటకు యుండిన గా కొంత దైనం గలదు.

గోపి—కి. మేమని మోహించితిమో యది మామనంబులం గలదు ముందు వలువలొసగిన మీకది తెలింగించెదము.

కృష్ణ = దర్వు = మెదుకులకాంభోది = ఆది.

యీమాయలు నేర్పెదరో నాకు యెవడ నేర్పెనో యీ మాటలు మీ కెవరు బోధించిరి నామీదను విశ్వాసంబు లేద ॥యీమా॥ అచ్చట నుండి రామగ చుబలికేరు. వచ్చెరమీ మీగట్టు చీరలడిగేరు యిచ్చెదా ననుగాను ॥యీమా॥

గోపి — కృష్ణా! మీకేదు రాము వారనూ?. మీయిస్తాను సారము వ
చ్చుచున్నారము.

(అని మర్మములు హస్తములచే గప్పుకొని నీరు త్రొలగి
వెలుపలకు వచ్చి)

దర్వు = కాంభోజీస్వరం = ఆది.

గోపాలా మా మానపటంబు లోసగగ రాదా యిక గోపాల కరాదా మా పైపం తమదేలసయా. మరిచలికోరగ జాలము నీదయ మా మీదర గను మో ॥గోపా॥ ధరసం మనస్రో ల్లరిపా లితమో కటు వం న్మర్కశి వరసాగరధీ. రుడవో॥

కృష్ణ — తే గీ॥ సిగ్గదేలను చెలులార చిన్ననాటి
నుండి మీలోన జెలగితి నువిదలార
రెండు చేతులు పైకెత్తి దండమిడిన
చీరలిచ్చెద గొసపొండు శీఘ్రముగను.

గోపికలు — నీటిలో నుండి వచ్చినదే గాక చేతులెత్తి మ్రొక్కమనుచు
నాడవు. (అని వక చేత మ్రొక్కి)

కవి — సీ॥ చిన్న వారికి విద్య చెప్పి మేలొందుటో
మూలికాంచంబైన క్షీరగనటా

నృపులజయించుటో సుపరాక్రముండవై
కులమురక్షించుటో గుణముగల్గి
భూమిపాలించుటో పురుషకేసరివయ్యు
దాసులబ్రోచుటో దయదలిర్ప
జనులగాపాడుటో ఘనధర్మయుతుడవై
బీదలనేలుటో ప్రేమగల్గి

తే గీ॥ యిటులమానముదీయనీ కేమిగొప్ప
వారివారలువీడునా వారటంచు
వావిపరసలుదలుపంగ వలదెకృష్ణ
సిగ్గుబోయెనుయికనైన చీరలిమ్ము.

కృష్ణ——కం॥ ఓకచేత మ్రొక్కి వేడిన
వికుచ స్తనులార యొసగ రెండుకరంబుల్
ముకుళించివయికి నెత్తిన
ప్రకటితముగపటములిత్తు భామినులారా

మధుర——అయ్యో! యిదియెక్కడిమాయ రెండు చేతులెత్తు మనుచు
న్నవాడు.

వీణా——యింకా సిగ్గేలకానిండు చల్లకయివచ్చి ముంతదాచనేల

కమలా——సరే! వాకేహారి చేతులెత్తి మ్రొక్కండి

(అని రెండుకరంబులెత్తి)

గోపికలు——గోపికా వస్త్రాపహార గోపాల కృష్ణా గోవిందో హరీ!

" " దర్వ = బంగళ = ఆది.

వ్రతభంగముగా కుండగనో చితిమో పతిమో గతిమ్రొక్కించిన
ప్రశ॥ చతురతగాని ప్రతిననుగాని నుతులతోగాని యతులితముగమా.

॥ప్రతి॥ మునిహృద్ధ్యాన ముఖసువిలాస ఘనఘనశ్యామ కవిజనపోష॥ప్ర

(అనవిని చెట్టుదిగివచ్చి కృష్ణుండు చీరలొసంగి పోతోఁ)

కృష్ణ—హే గోపికలార మీచేలంబులు గైకొంటిరా

గోపి—గైకొంటిమి.

కృష్ణ—మీ మర్మంబులుగానంబడియె మీవ్రతంబులు సఫలంబులయ్యె లజ్జనొంది దెల్పుకున్నను మీమనోభీష్టప్రకారము రాత్రులయందు నన్నుఁ బొందగలుదురు మీయిరవుల కరుగుఁడు.

గోపి—చిత్తము స్వామి.

(అని గోపికలు వెళ్ళుచున్నారు.)

(గోపాలకులు గోవులతో ప్రవేశించుచున్నారు.)

కృష్ణ—హే గోపాలకులారా

గోపాలకులు—యేమి! నల్లబ్బాయి

కృష్ణ—మ॥ నవమేఘంబులునింద్రునాజ్ఞకొనిమంచన్ గర్జనస్ఫూర్తితో
జవనంబై వడిగండ్లవానలరుచై పాకోపసంబందునే
యువనీజంబుల క్రిందడాగుపశువుల్ యామ్యద్రిఛత్రంబుగా
నవలీలన్నొకకేలనెత్తెదనుమీ రాలన్ మరల్పుండిటన్

(అని గ్రేలి పర్వతము నెత్తిన గోపాలక గోగణంబులు దాని క్రిందనిలచి వర్షము నిలచిన వెలుపలవచ్చినారు పర్వతం క్రిందదిగిదినంత గంగులు పోలురాజు ప్రవేశించుచున్నారు)

గంగు—పోలురాజా! నల్లబ్బాయి పిల్లకోడు పాడలే నేనుపదంయె సూత్రిల. తాళంతప్పకుండ సవ్వనవ్వాలే నామేటిజూడు

పోలురాజు—యేదిపాడేసు.

గంగు = దర్వు = బారువరాగం = ఆది.

మొట్టమొదట నాకంచలికాడు కుట్టుడంటె కుట్టుడుగాడునూడు జుట్టుజుట్టుకుముల్లుబెట్టువాడు చూడడానికి జీట్టెడంతలేడు హాహాహాహా హా హాహాహాహాహా హాహాహాహాహా హాహాహాహాహా హాహాహాహీహీ

గోలు — ఆవులమట్టుకు దోలకరావే తెరమ్మా.

(అక్క వెళ్ళుచున్నారు. అక్రూరుడు ప్రవేశించుచున్నాడు. కృష్ణాంగని)

(తనలో) అక్రూరు = దర్వు = హంసధ్వని = రూపక.

హరినిగంటిని నేనవివేకుడనైన శ్రీ ॥హరి॥ పరమేశుని బ్రహ్మాదుయుని ॥హరి॥ మునుజన్మమునందు నేట్టి పుణ్యము జేసితినో మునులకైనన గోచరుని మూలకారణుని మహాత్ముని ॥హరి॥

వ. నేనిప్పుడే కృష్ణునెదుటం బడిన నితండు కంసునపంపునహింసింప నేతెంచినవాడని చూచునో యకుటిలుండని జూచునో నాభాగ్యమెట్లున్నదో నైననుశరణాగత వత్సలుండుగదా ప్రొక్కి నిలచెదను.

(అని యెదుటబడి)

అక్రూరుడు = ఉత్పలమాల.

శ్రీపతి కృష్ణదేవ కవిసేవిత కంజదళాక్ష కేశవా
పాపవిదూర దైత్యహర పన్నగమర్దన లోకరక్షణా
గోపిజనానుకూల వర గోగణపాలన వేణుధారణా
నీపదవారిజంబులకు నేనిటు ప్రొక్కెద నన్ను బ్రోవుమా.

(అని ప్రొక్కి లేచిన నక్రూరుం గౌగలించివిడచి కూర్చుండనియమించి)

కృష్ణ — అక్రూరా! యెచ్చటినుండి

అక్రూ — మధురనుండి స్వామి.

కృష్ణ=దర్వు=కమాస్=చాపు.

నీకు నీ సఖులకెల్ల నిఖిలసౌఖ్యమగదా నీకులస్తులకును ప్రజకు నిరతశుభంబేగదా ॥నీకు॥ మామ ముక్త భయుడైభట్టులు క్షేమమేగదా యేమికార్యమునకునీ విటకువచ్చితివాగదా ॥నీకు॥

అదియునుంగాక

కం. కారాగృహమందున న
క్రూరా వసుదేవ దేవకులు బ్రతికిరె యంటు
నీరాకకు వారలుగని
ఘోరభయముబడిరో మదిని యెటు చింతిలిరో

అక్రూ—దేవా! దేవకీవసుదేవులకు హరిజన్మించి రాక్షసహతి మొనరించునని దెల్పిన నారదుని వచనంబునంజేసి కారాగృహంబునం దుంచినవాడు. కంసుండు యిప్పుడు ధనుర్యాగంబుపేరుజెప్పి మిమ్ముల బిలచుకరమ్మన్నాడు మహాత్మా! (అనిన నగి)

కృష్ణ—అక్రూరా! నీవు మధ్యస్థుండవుగాన మర్మంబులేక దెల్పినాడవు. ముందు నీవుజనుము వెనుక మే మరుదెంచువారము.

అక్రూ—చిత్తము దేవా! (అని అక్రూరుడు వెళ్లుచున్నాడు)

కృష్ణ—హేగోపాలకులారా! మధురానగరంబున మహీనాథుండు మఖంబుజూడ బిలపించినవాడుగాన భోవలయు పాలు పెరుగు నేతులు గూడబెట్టితెండు.

గోపాల—చిత్తము నాగన్న దొరక పెరుగుకావడి నాదొరక నేతికావడి పోలురాజుది బుంగపాలు పాలకేమితక్కువ— నే కిట్టమ్మ యీరోజ్యేడు నీయెర్రిగాల వచ్చిక బాగాపట్టింది పశువులు తెగబలిసినియ్యాసరేగంద నీవు మందలోకివచ్చి కాలుబెట్టింది మొదలుకొని సిం

బాలభయం లేదు సిరితగండ్లబయం లేదు యీడాదితిరిగేటప్పటికి యేళేసి పెయ్యలు కడుతుంది మ్యో పాడికేటితక్కువ పదండి ప ప్పుగూడు దిసివత్తాము.

(గోపికలు ప్రవేశించి తమలో)

దర్వు=బేగడరాగం=ఆది.

హరినిజూసి మన మరచినముష మోర్వగలమా సిరతము నగవులు సరసములాడెను ॥హరి॥ అధరసుధారస మనుమందిడిమన మదనజ్వరము ను మాన్పుభిషగ్మణి ॥హరి॥ మధురానగరపు మదవతులనుగని మదిమ న లనుమరచీ మరలిటురాడుగదా ॥హరి॥

మధుర—వారిజాక్షి యదుకుమారుండని పేరుబెట్టుకొని మనకృష్ణునిబిలచు కపోవుచున్నాడట నేనెటులోర్తును,

మీనాక్షి—వారిజాక్షి! నే శౌరి మురళిగానైన జన్మించకపోతిని గదా. మోవినానుచు వెంటనుందును,

వారిజా—(కృష్ణుంగని) అయ్యో! మాధవా! యియ్యెడ మముంబాసిన మాత్రాన సయ్యాటలాడువారెవరు

కృష్ణ—కం. బాలామణులారా యిటు
జాలింబడనేల నేను సంగునపత్తుః

గోపి— మేలవు నీకటు శ్రీ గో
పాలా జని వేగరమ్ము పద్మదళాక్షః

(అన గోపాలుడు)

కృష్ణ—గోపికలారా! మరల మీకు దర్శనంబిచ్చెదను మీరు నిలువండి

[అనినపిని గోపికలు వెళ్లుచున్నారు.]

కృష్ణ—గోపాలకులారా! పాలకావిండ్లుగొని రాండి మధురకు బోవుదము.

గోపాల—లగా కదండి పప్పుగూటికి యీకలైనపుడు పాలు పెరుగు ద్రావవచ్చును,

(అని కృష్ణునివెంట గోపాలకులందఱు వెళ్లుచున్నారు)

గద్య.

ఇది శ్రీ హరి చరణారవింద మకరంద బిందాస్వాద
నేందిందిరాయమాన మానసుండును కమ్మవంశ
పయఃపారావార రాకా సుధాకర నాగినేని
శ్రీకృష్ణమచౌదరీ తనూభవుండునగు వెంకట
కవీంద్ర ప్రణీతంబయిన శ్రీకృష్ణ
లీలా నాటకము నందలి
తృతీయాంకము
సంపూర్ణము.

శ్రీకృష్ణలీలానాటకము.

చతుర్థాంకము.

(రంగము మధురాపురి.)

కంసకోట

కంసుడు కూర్చునియుండగా (అక్రూరుడు ప్రవేశించి)

అక్రూ—ఏ. వో కంసరాజా! బలరామ కృష్ణులు వచ్చుచున్నవారు.

కంసు—అలాగా (అని భటునిం గని) ఓరీ భటాగ్రేసరా రామకృష్ణులు వచ్చుచున్నారట ద్వారంబులందు కావలివారలను జాగ్రతగాయుండునటులాజ్ఞాపింపుము.

భటు—చిత్తము.

(అని భటుడు కంసుడునక్రూరుడు వెళ్లుచున్నారు.)

(చాకలి పోలడు జాలి ప్రవేశించుచున్నారు.)

(భటుడు ప్రవేశించి చాకలినిం గని)

భటు—ఒరే! చాకలి

చాక—అయ్యా

భటు—కంసమహారాజుగారి కచ్చేరికి సున్నంకొట్టవలెనుత్వరగారమ్ము

పోలడు = దర్వు = హరికాంభోది = ఆది.

నేనేచిక్కినానంటయ్యా నీ తృణ్యాంబంగారంగాను గూనినారిగాడు కండ్లగుంట పోలుగాడు లేడ ॥నేనే॥ మొన్నసవారి మోసినందుకు నున్నపాకు యివ్వలేదు మెన్నాళ్లు బోర్లపాటయ్యా యీబాపట్టోతు నా కరిసీకు ॥నేనే॥ యేట్లోమాన్యంపోయిందగ బెరెవ్వరినడుగుతేవామాటం టరు యెట్లానాకరి జేసేదంటే యేడుస్తాను సెయిమంటారు ॥నేనే॥

వ. వంతునాదిగాదు నారిగాణ్ణి యీరిగాణ్ణి కనుక్కో సేనుదొ తోరి గంజిగుడ్డలు పిసుచుక రావలె

(అనిన విని భటుడు వెళుచున్నాడు)

పోల——ఓసిజాలే

జాలి——యేంబహుతుసాకరముంగావుండది నాపుట్టింటికి సేపోతా

పోల——అయితే నాయాడదానివైతివే యేమనివిల్చేదే

జా——జాలవాగుఅనరాదు.

పోల——అట్లాంటిదానివేకాని సేనుగంజిగుడ్డలు పిడుచుకొని వత్తానుగాని నీవు పోయి సీగమ్మ గారినారమ్మ పారేగట్టి కొచ్చిందంటు చీరిత్తుంది యడిగిరావే.

జాలి——ముగ్గుసున్నం బెట్టలేదని ముద్దేమొగేసింది చీరేమిత్తుంది. సిగ్గుమాలోన్నిడా.

పోల——ముద్దిగేస్తె మురగెయ్యాలేక పోయినావంటా.

జాలి——మురగేస్తెముడ్డపూసలు యిరగదన్నరంట్రా.

పోల——తన్నడానికి కాలెత్తాడదె తల్లిగుడ్డ పిల్లా పిలగుడ్డ తల్లేతాక్కరె సాకిలోశ్రీరమణం నాంబశివుడయిన తిప్పుకొంటాను మనసుము క్కలోముసిగి ముక్కిలోతేలాక్నె తెలివివిరాలిన పెద్దవాళ్ళా.

జాలి—వరేకాని పొద్దెక్కిండి సవుడు మన్నంబెట్టరాదు

పోలడు = సంవాదం = దర్వు = జంఝాటి చాపు.

తేకంజామున లేసి నీ వేమి జేత్తివోసి సాకిబండ కేసి నినుసల్వ జేత్తునోసి.

జాలి—సల్వసేయడానికి బుడ్డజాలుగాడ్ని కూటికి పిలవబోయినారా నీ బింక తేలపోరా

పోల—పోరి పోరి మెన్నూరవు నారిగాడ్లొనన్ను యేరుపడగ జేసి నన్నేంత జేత్తి వేబుచ్చి

జాలి—బుచ్చి బుచ్చియంటి చిన్నపోలుగాడువింటె నీమచ్చ మాపునోరి ననుమాటమిగులకోరి

పోల—వ.మాటమిగలనుగాని యీళోక కమ్ములుపిండి

దర్వు చాకిబాసకుజుట్టీ చల్లంగపాయినబెట్టి కోకలుడకబెట్టి రాగోల్ కట్టిబెట్టు

జాలి—పెట్టినానుగాని నీ బింక తెల్లమాని ముట్టుకోకబట్టుదీని మురికివదలగొట్టు

పోల—మురికిపోయెగాని పూళ్ళోమద్ద కేగుసోని సరగునబోయిరావె జొన్నసంకటయిన తేవె

జాలి—తెచ్చెతల్కి నీవు తేగబారడంతపొడువు వచ్చెతల్కి కట్టుగట్టినాగ్ల చేపను బట్టు

పోల—మంచిదిపోగాకునీ సంచిలో జినాకు రవ తుంచిపెట్టిపోవె పొయితుమ్మకంప తేవె

జాలి—శా నానమ్మనస్త్రోలు మనసాకళోళ్ళమేలు మానకమడిఏలు మానయ్య లింగమేలు

పోల—వ. మానయ్య లింగమంటె యనకే

జాలి—వోరి మాసిన మొగమోడ మడియేలు మానయ్య లింగాన్నే యెరువు కోలన్నలోజడకో పెత్తానంటబాలింతే కోపెత్తావంట యిదె గయెరుగవు నాడుపార జేవమ్మ కొంగుమాత్తై యీశరువ రానబుట్టిన యీరబద్రుడు తనతల్లిచీరవుతుకుతుంటె ఆయన సెమట బిందువుల్లోగుండా గదూ మానయ్య దేవుడుబుట్టింది బుట్టితండ్రి సేతులో సీరెదీసుకోని సవుడుమున్నంబెట్టి పోంగ సవుడకబెట్టి కమ్ములుపిడిచినుద్ది శ్రేపియా కాశానయారేసి తీసుకవచ్చియి. తై అమ్మోరు మోచ్చుకోని ముందుకలియుగంలో ముందుగుడ్డసీడి ముదు కూడుసీది ముందు మైలశాటనిదిఅనివరంయి త్తైగదూ అప్పుడు లచ్చాతోంబయి యీరేలయ్యలకు వుతికిమానయ్యలింగమైనది నంకురాత్రికిమానయ్యకు పొంగలి పెట్టింది మాసినసీరెలంటుకోవడానికి కుదురత్తుండది పొద్దెక్కింది పోవాలె గుడ్డలు తొందరగా బండకేసి కొట్టుకోని చాకిరేవులో సల్వచేమక పోదాంకానియ్యి

పోల—(గుడ్డ చేతబట్టి) యెంతవుతికినా మైలపోలేదే యీటిదుంప తెగ!

(అని పోలడు బీ బీ యనివుతుకుచున్నాడు)

(రామకృష్ణులు గోపాలకులతో ప్రవేశించుచున్నారు రజకునింగని)

కృష్ణ—ఓ పెద్దచాకలి సీపిటురమ్ము

పోలడు—మడిఏలుమానయ్య వరానబుట్టిన వాడ్లమైతే వో చాకలి వోచాకలని బహు తుస్కారంగా పిలుస్తావే యెవనోయి, నీవుయిట్టాను

కృష్ణ—యేమిరా యిట్లంటె

పోల—యీసారి అనవయ్యాలంటె

కృష్ణ—వినవా వెయ్యిసార్లంటాను యేమి

పోల—యేమయ్యా ఒహూ దుడ్డు సాగిత్తావుయిట్లాటివారిని శానామంది చూసినాం

కృష్ణ—చూసేయేమిరా

పోల—మీరోరు

కృష్ణ—మేము మీరాజు అల్లుళ్లము

పోల—అయితేనేమి

కృష్ణ—మాకు కట్టుకొనుటకు యీవస్త్రములు కావలెను

పోలదరువు=సావేరి=ఆది.

యెట్టరా రాజేంద్రుని చేలములిమ్మనమీనోరెట్లాడెనుహా గట్టా కోలుదురే గొల్లలుమా కంసోద్ధతప్రాణముగోల్పోదుకు ॥యెట్టు॥ ఘట్టి పెరుగుమీ పొట్టలనిండగ కుట్టెళ్లగడిని ముట్టపాగరుచే ॥నెట్టు॥

వ. యిందాక అడిగినట్లు మళ్లీ అడిగితిరా మీప్రాణాలు మీరు కండ్లజూడరు పట్టపురాజు పుట్టంబులు మీరు గట్టందగదురా హా కాతులారా!

కృష్ణ=కోపముతో కందము.

గట్టదగదంచు నాతో
ఘట్టిగ బల్కెదవు నీదు గర్వముచెడగన్
ముట్టపాగరణగ నిదుగో
గొట్టెద నీతలనువ్రేగగ నాలుము రజకా

(అని కృష్ణుండు నొక్క దెబ్బగొట్టిన చాకలి పడుచున్నాడు.)

(తక్కిన చాకలివాండ్లు వస్త్రములు వదలి వెళ్లుచున్నారు.)

కృష్ణు—హే గోపాలకులారా! మీయిష్టంబయిన వస్త్రములు ధరించుడి

గోపా—చిత్తము.

పోలు—నాగులు నాకు చిట్టెలపంచె

నాగు—పోలురాజా! నాకు లచ్చి నారాయుడంచు పంచెలు దొరికినవి.

(అని వస్త్రములు ధరించుచున్నారు)

కృష్ణు—హే! గోపాలకులారా! మధురలో ప్రవేశించి శత్రుహరణంబు
జేయుదాము రాండి

(అని వెళ్లుచున్నారు.)

రంగము - కంసుని మేడ.

(కంసుడు చాణూర ముష్టికులు ప్రవేశించుచున్నారు)

కంసు—హే! చాణూరముష్టికులారా! రామకృష్ణులు మధురలోనకు
ప్రవేశించుచున్నారట వారల బరిమార్చిరండు.

(అని కంసుడు వెళ్లుచున్నాడు.)

[రామకృష్ణులు గోపాలకులు ప్రవేశించుచున్నారు.]

(కృష్ణుంగని) చాణూ—నీవెవరు.

కృష్ణ—నే పూతన నారుండను.

సంవాద సీసపద్యము.

చాణూ=పూతనచను ద్రాపి పొలియించినటుగాదు
సమర స్థలంబున జయముగొనుము.

కృష్ణ= సమర స్థలంబున జయమొందగలుగుమేము
బాలకులముగాన బలముగలదె

చాణూ=బలముండినను మహాబలులగు మధురాపు
రాధీశ్వరుల కైదు రానగలరె

కృష్ణ= అవును మీ రెటులైన నాహవ నైపుణ్య
ధీరులు మాతోడ పోరదరమె

చాణూ= యోర మర్మంబుగా మాట లాడెదేర

కృష్ణ= యుదియు మర్మస్థులకు నటు లర్థమవుగు

చాణూ= నైన నీవేమి సేతువు యంత లేవు

కృష్ణ= యంత లేవననేల నీ యహము జూపు.

చాణూర కం. జూపెద నాతో బోరగ
గోపాలక మూర్తి జూడ కొంచెంబగుని
వేపాటివాడ విదుగో
గోపాలక నిన్ను బట్టి గొట్టెద బడగా

కృష్ణ—కం. గొట్టెదనని బెదరింపుచు
వట్టి ప్రగల్భంబు లేల వదిరెద విదుగో
గొట్టెద నాచే దెబ్బకు
ఘట్టిగ నీవట్టి కట్టు గదలక నిలుమా.

(అని యొక దెబ్బగొట్టిన చాణూరుడు బడుచున్నాడు)

(బలరామునింగని) ముష్టికుడు

ఓరే బలరామా మావాడిపైకి గాదు పోవుటకు నాపైకిరమ్ము

బల—నీపయికి వచ్చుటకు నేనే (అని గ్రుద్దినముష్టికుడుబడుచున్నాడు

కృష్ణు—హే! గోపాలకులారా! కంసభటులరుదెంచుచున్నవారు నొక్కరినైన బీరువోవకుండా మట్టుబెట్టుడు

కం. యదువంశకీర్తిధరులై
మదమడగగ నొక్కడొకడు పదుగుర గుండెల్
బెదరగ వైరులఙ్జీల్చుడు
గదసియు వేటలనుజించుకరణిం దోపన్

గోపా—చిత్తము.

కం. ఒక్కడు పదుగురజంపుట
నెక్కువగా దొక్కడొకడు నేనూటికి పెం
పెక్కిన యదువీరుల మో
చక్కనికృష్ణా త్వదీయ సత్కృపవలనన్

(అని కంసభటులం గని గోపాలకులు తొడలుదట్టుచు)

కం. అందరు గుమిగూడిన మిం
మందరినిం దీర్ఘనిద్ర నందించెద మో
మందమతులార మాయదు
నందనులతో పోరగలరె నరరిపులారా!

(అని గ్రుద్దినగ్రుద్దులకు కంసభటులుపడిపోవుచున్నారు.)

కృష్ణు—హే బలరామన్నా గోపాలకులారా కోటలోనం జొచ్చుదాము రాండి. (అని వెళ్లుచున్నారు.)

కంసుడు మంత్రి ప్రవేశించుచున్నారు.)

కంసు—హేమంత్రిపుంగవా!

మంత్రి — యేమి కంసరాజా

కంసు = సీసపద్యము.

బహుమూర్ఖులగుగోప బాలకులనుమన
కోటకురాకుండ గొట్టిరండు
సామర్థ్యమునఘట్టి రామకృష్ణులబట్టి
మదమడంగగగొట్టి మట్టిరండు
జనకు ద్వేపరులకు యనుకూలుడాయుగ్ర
సేనుని నులి నులి జేసిరండు
దుర్మార్గుడైననం దునిద్రుంచివసుదేవ
క్రూరునికత్తుల గోసిరండు

తే గీ॥ నాదుమాటలువినిమీరు క్రోధమునను
శాత్రవులపైకిపనివిని జంపకున్న
యీపరిఘుబూనిమిమ్మింత లింతలుగను
నరికివేసెదమత్కోప మెరిగిపొండు॥

మంత్రి — మేషి. శ్లాగుదు మదుగో బలరామ కృష్ణులు వచ్చుచున్నవారు

(అనుచున్నంతబలరామ కృష్ణులు ప్రవేశించుచున్నారు)

(గోపాలకులు ప్రవేశించుచున్నారు కంసుంగాంచి కృష్ణుండు)
(గజంబుపై కేగు సింహంబువలె విజృంభించి.)

కృష్ణు — హే కంసా మానవహింసా యికమానుము.

(అని కేశబంధంబు బట్టినేలంబడగొట్టిన కంసుడుబడుచున్నాడు)

(కంసునితమ్ములను బలరామాది గోపాలకు
లు గ్రుద్ది పడగొట్టుచున్నారు.)

కృష్ణు — హే గోపాలకులారా దేవకీవసుదేవులనుచెరవిడుపింపుదమురండి

గోపా — చిత్తమూలాగే

రం గ ము .

(చెరసాలలో దేవకీ వసుదేవులున్నారు వారిని విడిపించి కాళ్ళసంకెళ్లువూడదీసి బలరామ సహితుండయి ప్రమొక్కి)

కృష్ణ = దర్వు = బ్యాండ్ స్వరం = ఆది.

గం టిరిగా నిమము గారా బముగావిరా ఝుం టం బెంచెదుభా గ్య మేమియునొందనై తిరి ॥గం॥ మీ ప్రేమలుమా మీద జూపు చుం డ గా నా ప్రా ప్తం బీ న్నాళ్లుమాకు లేదుగా ॥గంటి॥

తే. గీ॥ తనువుచే పనిచేమరి ధనముచేత
తల్లితండ్రులవృద్ధుల తానుగోరి
పరిణయంబగుసతిని గాపాడకున్న
వాడుధారుణితలపతితున్న తుండు॥

వ. గానజనని జనకులారా కారాగృహంబులందు మానిటుత్యార్థం బు మిమ్ము కంసుడు కష్టపెట్టుచుండ సామర్థ్యంబు గలవారమయ్యును కాలవశంబున ఏదివారింప లేనినిర్దయులమైతిమి నేడుమాతప్పులు క్ష మింపవలయును.

(అనిప బలరామ కృష్ణులను దేవకీ వసుదేవులు గౌంగ లించి విడచుచున్నారు వుగ్రసేనుడు ప్రవేశించుచున్నాడు వానింగని)

కృష్ణ — హే మాతామహా

వుగ్ర —యేమికృష్ణా

రం గ ము సిం హా స నం .

కృష్ణ- తే గీ॥ జనులకిష్టంబుగానిరా జ్యంబదేల
జనుల మేలెన్నకుండురా జన్యుడేల

జనులసౌఖ్యముగోరని జన్మమేల
మూడుగననప్రయోజన ములునరేంద్రా

వ. గావునజనులకయిష్టుండయిన కంసుండు నష్టంబయ్యె నెల్లరకు నిష్టుండవయిన నీవుసింహాసనంబెక్కి రాజ్యభారంబు వహింపుము.

ఉగ్ర—నాయనా కృష్ణా సర్వశక్తిసహితుండవు జగదీశ్వరుండవైన నీకీ జగత్పాలనంబు సులభంబుగాన నీవువహింపుము.

కృష్ణ—హేమాతామహా! యయాతిశాపంబునంజేసి యాదవవీరులీమను జేశ్వరాసనంబు తెక్కంజనదుగాన నీవు భూమీశుండవై యదువృష్టి భోజదశార్హ కుకురాంధక ప్రముఖులగు భవదీయ జ్ఞాతుల మనోవారిజాతంబు లుప్పొంగ సర్వజన సౌఖ్యంబుగా రాజ్యంబేలుము.

(అని ఉగ్రసేనుని సింహాసనం బెక్కించుచున్నాడు.)

కృష్ణ—తే.గీ. సకలభాగ్యంబు లాయువుల్ సంతసంబు
లతిశయంబగు పాడి సస్యములకొప్ప
వానలుం బుత్ర పౌత్రులు వర్ధిలంగ
మధుర నిత్యజనాహ్లాద మధురమగును.

అనుచున్నంత యిరువురుపౌరకాంతలుప్రవేశించికృష్ణునిపైపూలుజల్లుచు
తమలో పౌరకాంతలు సీసము.

నందకుమారుడై బృందావన చరుడై
పశువులగాచిన గోప బాలుడితడె
మురళిగానవినోదమునునల్పి గోపికాం
గనలజొందిన శుభాకారు డితడె
కలుషాత్ములగు దుష్ట కంసాసురాదుల

ఖండించి వేసిన ఘనుఁ డితండె
దేవకీ వసుదేవ భావజ్ఞులను చెర
విడిపించి వేడిన వినయుఁ డితఁడె

తాతయగు నుగ్రసేనుని నేత చేసి
రాజ్యమొసఁగిన సద్ధర్మ రక్షకుఁడితఁడె
విష్ణుఁయవతారమనఁగు కృష్ణుఁడితఁడె.
గాన వీరికి హారతివ్వము వువ్వుబోణి

హారకాంత = ఆరభి = ఆది.

జయజయహారతి సారసనయనా జయహారతి కంసాసురహరణా ॥జయ॥ నమరసభావ మునినన్నుత పాదా కమలనాభ వేణుగాన వినోదా ॥జయ॥

(పైవిధముగా హారతిపాట యిూశ్లోకము పాడవలెను.)

కల్పిత కల్పవల్లి భాస్కర విలసితవృత్తం.

సారసభవనుత సద్గుణసారా సారసచరణవిజలనిధిధీరా
ధారుణరిపుముర దైత్యవధారా ధారుణిసుకమల భవభవదూరా
గౌరవినయనవికల్పితకారా కారణనయన యఘమనుజ ఘోరా
మారశతజయ సమా సుకుమారా మారుతిప్రియ శరమంగళసారా.

గర్భప్రథమఖండము.

సారసభవనుత సద్గుణ
సారా సారసచరణ విజలనిధిధీరా
దారుణరిపు మురదైత్య వ
ధారా ధారుణిసుకమలధవ భవదూరా

గర్భద్వితీయ కందము.

గౌరవినయ నవికల్పిత
కారాకారణ నటన యఘమనుజ ఘోరా
మార శతజయ నమా సుకు
మారా మారుతిప్రియ కరమన సువిచారా.

(యిదేలాలి యిదేజోల యిదేపదము)

అట్ల ఆది యేకరూపతాళములో యిష్టానుసారముగా
నన్ని విధముల బాడవచ్చును.

కల్పిత కల్పవల్లీ భాస్కర విలసిత వృత్తం.

సారసభవనుత సద్గుణసారా సారసచరణ విజలనిధనీరా
దారుణరిపునుర దైత్యనధారా ధారుణిసుకమల ధవభవదూరా
గౌరవినయనవి కల్పితకారా కారణనటన యఘమనుజఘోరా
మారశతజయన మానుకుమారా మారుతిప్రియకర మంగళకారా॥

గద్య.

ఇది శ్రీ హరి చరణారవింద మకరంద బిందాస్వాద
నేందిందిరాయమాన మానసుండును కమ్మవంశ
పయః పారావార రాకా సుధాకర నాగినేని
క్రిష్ణమచౌదరీ తనూభవుండునగు వెంకట
కవీంద్రి పరిణీతంబయిన శ్రీకృష్ణ
లీలా నాటకము నందలి
చతుర్థాంకము
సంపూర్ణము.

మావద్ద వెలకు దొరకు గ్రంథములు.

శ్రీరామజననాటకము	పోస్టేజిగాక	రు 0—10—0
శ్రీరామలీలానాటకము		1—6—0
శ్రీకృష్ణలీలానాటకము		1—0—0
శృంగారోషాకల్యాణనాటకము		0—14—0
చిత్రనళంగధరనాటకము		0—14—0
చిన్న కేశవశతకము		0—4—0
జగన్మోహనపదములు		0—8—0
హాస్యానంధప్రదాయిని		0—8—0
హరిశ్చంద్రనాటకము	పోస్టేజిసహా	1—0—0

ఈగ్రంథముల టయిటిల్ పేజీయందు నాచేవ్రాలునునాముద్రయును గలిగియున్నవి. అలా లేని పుస్తకమునుపట్టుకొని నాకు తెలియజేసినవారికి బహుమతి యివ్వబడును.

సదరు గ్రంథము కావలయువారు వంగవోలుతాలూకా అమ్మనబ్రోలుపోష్టుకు గ్రంథకర్తగారికివ్రాసి తెప్పించుకొనవచ్చును.